సన్న వడ్లకే రూ.500 బోనస్

చేగుంట: నార్సింగి మండలం సంకాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

టేక్మాల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డైరక్టర్లు

చిన్నశంకరంపేట: ఖాజాపూర్ గిరిజన తండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజాంపేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

అల్లాదుర్గం: కొనగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

నిజాంపేట, నవంబర్ 4: మండలంలోని నార్లపూర్‌లో ఐకేపీ అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తూ కొంటుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చేగుంటలో..

చేగుంట, నవంబర్ 4: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి మెదక్ ఎమ్మెలే మైనంపల్లి రోహత్‌రావు పేర్కొన్నారు. నార్సింగి మండలం సంకాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట,నవంబర్ 4: మండలంలోని ఖాజాపూర్ గిరిజన తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం, నవంబర్ 4: మండలంలోని ముస్లాపూర్, రెడ్డిపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ మల్లయ్య ప్రారంభించారు.

టేక్మాల్‌లో..

టేక్మాల్, నవంబర్ 4: మండలంలోని టేక్మాల్, ఎల్లంపల్లి, ధనూర, చంద్రుతండా గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

టీచర్‌ను మందలించిన ఎంఈవో

టీచర్, విద్యార్థి తండ్రితో మాట్లాడుతున్న ఎంఈవో తారాసింగ్

నర్సాపూర్, నవంబర్ 4: బ్రాహ్మణపల్లి జడ్పీ హెచ్ఎస్‌లో విద్యార్థిని చితకబాదిన టీచర్ అని నమస్తే తెలంగాణలో వచ్చిన వార్తపై స్పందించిన ఎమ్మార్వో తారాసింగ్ సదరు పాఠశాలను సోమవారం సందర్శించారు. బాధిత విద్యార్థి తండ్రిని పిలిపించి, టీచర్ మల్లయ్యతో మాట్లాడారు. విద్యార్థులపై ఇష్టారీతిన ప్రవర్తించడం సరికాదని, పునరావృతం కాకుండా చూసుకోవాలని టీచర్‌ను ఎంఈవో మందలించారు. మరోమారు ఇలాంటివి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రగ్బీ, ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 4: ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ, ఫుట్‌బాల్ క్రీడాకారులను ఈనెల 5, 8వ తేదీల్లో ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న రగ్బీలో అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలకు చేగుంటలోని తెంలంగాణ మోడల్ స్కైల్‌లో, ఈనెల 8న ఫుట్‌బాల్ అండర్-14 బాలుర, బాలికల ఎంపికలు మెదక్‌లోని స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఒరిజనల్ బోనాఫైడ్‌తో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు. రగ్బీకి సంబంధించి పీడీలు శారద, నాగరాజు, కోచ్ కరణం గణేశ్, ఫుట్‌బాల్‌కు సంబంధించి పీడీలు నాగరాజు, మాధవరెడ్డి, శ్రీనివాస్‌రావును సంప్రదించాలన్నారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, నవంబర్ 4: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు.

నార్కోటిక్ డ్రగ్స్ కిట్ల పంపిణీ

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 40 నార్కోటిక్ డ్రగ్స్ కిట్లను పంపిణీ చేశారు. సిబ్బంది వాహనాలను తనిఖీ చేసే సమయంలో అనుమానితులను ఈ కిట్లతో పరిశీలించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ఏరియాల్లో తనిఖీలు నిర్వహించినప్పుడు వీటిని ఉపయోగించాలన్నారు.

ఆయిల్ పామ్ తోటలతో అధిక ఆదాయం

- ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ప్రతాప్‌సింగ్

ఆయిల్ పామ్ తోటల సందర్శనలో జిల్లా రైతులు

మెదక్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): ఆయిల్ పామ్ తోటలతో అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ప్రతాప్‌సింగ్ తెలిపారు. జిల్లా లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా దమ్మపేట అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు. ఫ్యాక్టరీని సందర్శించడానికి జిల్లా నుంచి సుమారు 100 మంది రైతులను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలుగా వక్క, కోకో, జాజికాయ, అరటి మొదలైనవి పండించుకోవాచ్చన్నారు. అశ్వారావుపేటలోని రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఆయిల్ పామ్ కర్మాగారాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్లు, రైతులు పాల్గొన్నారు.

అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

ప్రారంభిస్తున్న డాక్టర్ జీవన్ జైడి

నర్సాపూర్, నవంబర్ 4: అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహిస్తున్నదని డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో అఖిల భారత సాంకేతిక మండలి ఆధ్వర్యంలో 4 నుంచి 9వ తేదీ వరకు కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్-బేసిక్స్ అండ్ ఇండస్ట్రీయల్ అప్లికేషన్స్ అనే అంశంపై సమగ్ర శిక్షణ ఉంటుందని తెలిపారు. బిర్లా ఇనిస్టిట్యూట్ అండ్ టెక్నాలజీ సైన్స్ పిలాని హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ జీవన్ జైడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎఫ్‌డీ సాధనం అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నారన్నారు. దీంతో మెకానికల్, కెమికల్, ఫార్మా విభాగాల్లోని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే, మెకానికల్ విభాగాధిపతి వరుణ్, కో-ఆర్డినేటర్స్ ఓబుల్‌రెడ్డి, పద్మారావు, ఏవో బాపిరాజు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబు

చేగుంట, నవంబర్ 4: ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నార్సింగి మాజీ జడ్పీటీసీ బాణపురం క్రిష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరం బాబు పేర్కొన్నారు. నార్సింగి మండల కేంద్రం, జెప్తిశివునూర్ తదితర గ్రామాల్లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం పరిశీలించి, బాధిత రైతులతో మాట్లాడాడు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

పెండింగ్ బిల్లులు చెల్లంచకుండా పనులు చేసిన ప్రజాప్రతినిధులను ఇబ్బందులు గురిచేయడం సరైన పద్ధతి కాదని నార్సింగి మాజీ జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మాజీ సర్పంచులకు మద్దతుగా హైదరాబాద్‌కు తరలిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని అరెస్టు చేశారు. వారికి మద్దతుగా తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరం బాబుతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను వేరుగా కొనసాగించాలి

కౌడిపల్లి జూనియర్ కాలేజ్ విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి దామోదర

కౌడిపల్లి, నవంబర్ 4: మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో డిగ్రీ కాలేజీని నడపొద్దని ప్రిన్సిపాల్, విద్యార్థులు మంత్రి దామోదర రాజనర్సింహకు సోమవారం వినతి పత్రం అందజేశారు. క్లాసులు షిఫ్టింగ్ పద్ధతిలో నడిపితే విద్యార్థులకు ఇబ్బంది అవుతున్నదన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి డిగ్రీ కాలేజీ కోసం మరో బిల్డింగ్‌ను మంజూరు చేయించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

గుంతలమయంగా జంగరాయి రోడ్డు

చిన్నశంకరంపేట, నవంబర్ 4: చిన్నశంకరంపేట నుంచి జంగరాయి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. రోడ్డుపై కంకర తేలడంతో ఆరోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు ఎంతో గొప్పవి

రామాయంపేట, నవంబర్ 4: స్వచ్ఛదనం పచ్చదనంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు గొప్పవని పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి అన్నారు. సోమవారం కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పరిసరాల్లో ముళ్లకంచెలు, పిచ్చిమొక్కలను తొలిగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ బాలాగౌడ్, అధ్యాపకులు బాలప్రకాశ్, సురేందర్‌రెడ్డి, బాబురావు, ఆంజనేయులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

పోలీసుల అదుపులో టేక్మాల్‌కు చెందిన మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీలు

శివ్వంపేట/టేక్మాల్/ వెల్దుర్తి, నవంబర్ 4: శివ్వంపేట, టేక్మాల్, వెల్దుర్తి మండలాల్లో మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టులు చేశారు. ఐదేండ్లలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో హైదరాబాద్ ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నించిన పలువురు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో శబాష్‌పల్లి మాజీ సర్పంచ్ రంగవల్లి సత్యంగౌడ్, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్, పాంబండ మాజీ సర్పంచ్ తలారి శివులు, వెల్దుర్తిలో అరెస్టు అయిన వారిలో జలాల్‌పూర్ మాజీ సర్పంచ్ రంగి కృష్ణ, ధర్మారం మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి, బస్వాపూర్ మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

చెకుముకి సైన్స్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఈవో రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 4: చెకుముకి సైన్స్ సంబురాలు-2024 పోస్టర్‌ను డీఈవో రాధాకిషన్ సోమవారం ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7న పాఠశాల స్థాయిలో, 21న మండలస్థాయిలో, 28న జిల్లాస్థాయిలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు సంబురాలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోహన్‌రావు, దేవ్లా తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా అకడమిక్ అధికారి సుదర్శన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

లింగాయత్‌లు ఏకతాటిపైకి రావాలి

మాట్లాడుతున్న వీరశైవలింగాయత్ లింగబలిజ రాష్ట్ర,కేంద్ర కమిటీ సభ్యుడు శివచరణ్

అల్లాదుర్గం, నవంబర్ 4: వీరశైవలింగాయత్ కులస్తులంతా ఏకతాటిపైకి రావాలని లింగబలిజ కేంద్ర కమిటీ సభ్యుడు శివచరణ్ అన్నారు. సోమవారం చిల్వెర ఐబీ చౌరస్తా వద్ద కులగణనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణనలో వీరశైవ కులస్తులు వీరశైవ లింగాయత్/ లింగ బలిజగా రాయించాలన్నారు. రాష్ట్రంలో 40 లక్షల పైనే జనాభా ఉన్నా, ఒక్కో విధంగా కులం పేరు రాయించడంతో ప్రభుత్వ రికార్డుల్లో 60 వేల జనాభా ఉన్నట్లు గుర్తించారన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పృథ్విరాజ్, ధనుంజయ, మధు, రాకేశ్, రఘు, పరమేశ్వర్, చెన్నప్ప, వీరన్న, సంగమేశ్వర్, మనోహర్, బసప్ప, శేఖర్ పాల్గొన్నారు.

అందరూ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలి

సభ్యత్వ నమోదులో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్

మెదక్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగులు విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఆ శాఖ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీహర్షల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదులో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్‌తో కలిసి పాల్గొని, సభ్యత్వ రుసుమును స్వీకరించారు.

మూఢ నమ్మకాలపై అవగాహన అవసరం

పాపన్నపేట, నవంబర్ 4: మూఢ నమ్మకాలపై అవగాహన కలిగి ఉండి ప్రజలను చైతన్యపర్చాలని ప్రిన్సిపాల్ నర్సింలు అన్నారు. సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. విజ్ఞాన ప్రతినిధి నరేశ్ అనుమానాలను నివృత్తి చేశారు. ఏఎస్సై సంగన్న అధ్యాపకులు పాల్గొన్నారు.

మూడ నమ్మకాలపై నివృత్తి చేస్తున్న విజ్ఞాన ప్రతినిధి నరేశ్

పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి

రామాయంపేట, నవంబర్ 4: ప్రభుత్వం పాత పీఆర్‌సీ, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మెంగర్తి ప్రణీద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

సమగ్ర సర్వేపై అవగాహన సదస్సు

కొల్చారం, నవంబర్ 4: కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర సర్వేపై ఎన్యూమరేటర్లకు ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దార్ గఫర్‌మియా ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. సాంఘిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుటుంబ, కుల గణనలో భాగంగా నమోదు చేయాల్సిన వివరాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీవో మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, నవంబర్ 4: ఇంటింటికీ వెళ్లి బీసీ కుల గణన నిర్వహించాలని ఎంపీడీవో ఆనంద్ సూచించారు. సోమవారం చిలిపిచెడ్ రైతు వేదికలో సర్వే అధికారులకు శిక్షణ ఏర్పాటుచేశారు. ప్రతి ఇంటికి సిక్కర్లు వేయాలన్నారు. శిక్షణలో తహసీల్దార్ ముసాద్దీక్, డిప్యూటీ తహసీల్దార్ సింధూజ, ఎంఈవో విఠల్ పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, నవంబర్ 4: నిజాంపేటలోని రైతువేదికలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే శిక్షణను ఎంపీడీవో రాజిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామ్మోహన్‌శర్మ, ఎంపీవో ప్రవీణ్, వార్డెన్ శ్రీనివాస్ ఉన్నారు.

ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

చిన్నశంకరంపేట, నవంబర్ 4: ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో దామోదర్ సూచించారు. చిన్నశంకరంపేటలో రైతు వేదికలో సర్వే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తూకం వేయకపోతే రహదారి దిగ్బంధిస్తాం

కొల్చారం, 4: మరో రెండు రోజుల్లో ధాన్యం తూకం చేపట్టకపోతే మెదక్, సంగారెడ్డి రహదారిని దిగ్బంధం చేస్తామని ఎమార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మండలంలోని సంగాయిపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, రైతులు దేవయ్య, లక్ష్మయ్య, భూమయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వాడకం ప్రమాదకరం

వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

టేక్మాల్, నవంబర్ 4: మత్తు పదార్థాల వాడకం ప్రమాదకరమని టేక్మాల్ జడ్పీ హెచ్ఎం రాజేంద్రప్రసాద్ అన్నారు. టేక్మాల్ జడ్పీలో ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులతో ప్రహరీ కమిటి ఏర్పాటు చేశారు. యాంటీ డ్రగ్స్‌పై వాల్ పోస్టర్ విడుదల చేశారు. డ్రగ్స్ వినియోగిస్తే 1908కు కాల్ చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు నాగరాజు, ఉమామహేశ్వర్, చాంద్‌పాషా, అజీత్, పవన్, రాజు, రవి తదితరులు ఉన్నారు.

దుండగుడిని కఠినంగా శిక్షించాలి

రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 4: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాయడానికి వచ్చిన యువతిపై కత్తితో దాడి చేసిన యువకుడిని కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం డిగ్రీ కళాశాల వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఏబీవీపీ నాయకుల వద్దకు ఎమ్మెల్యే రోహిత్‌రావు వచ్చి నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు.

పంట నూర్పిళ్ల నుంచి ధాన్యం చోరీ

పంట నూర్పిళ్ల నుంచి ధాన్యం తీసిన గుర్తులు

రామాయంపేట, నవంబర్ 4: పంట నూర్పిళ్ల నుంచి ధాన్యం చోరీ జరిగిన ఘటన డీ.ధర్మారంలో సోమవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రైతు సాయ సతీశ్ తన ధాన్యాన్ని గ్రామంలోని రోడ్డుపై ఆరబెట్టాడు. రాత్రి వరకు అక్కడే ఉండి ఇంటికి వెళ్లొస్తానని తెల్లవారు జామున వెళ్లాడు. వచ్చే సరికి ధాన్యంలో నుంచి సుమారు ఆరు బ్యాగుల ధాన్యాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో తనకు దాదాపు రూ.5వేల నష్టం వాటిల్లిందని తెలిపాడు.

ఘనంగా కార్తిక మాస ఉత్సవాలు

మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రామాయంపేట, నవంబర్ 4: పట్టణంలోని ఆలయాల్లో కార్తికమాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కార్తిక సోమవారం భక్తులు ఆలయాల్లోకి అధిక సంఖ్యలో చేరుకుని పూజలు చేశారు. అయ్యప్ప, భక్తమార్కండేయ, నగరేశ్వర, రాజరాజేశ్వర ఆలయాల్లో చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రమేశ్, మాజీ అధ్యక్షుడు సత్యం, యువత అధ్యక్షుడు బల్ల సుధాకర్, పూజారి బల్ల రాజయ్య పూజలు చేశారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

అల్లాదుర్గం, నవంబర్ 4: చేవెళ్లలోని శ్రీ సాయి సంగమేశ్వర జిన్నింగ్ మిల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి శక్తి వేలు, మార్కెట్ కమిటీ సెక్రటరీ సునీల్, బచ్చు రమేశ్, పురం కిశోర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేశ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావును సోమవారం కలిశారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందేలా పాలన అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

చేపల వేటకు వెళ్లి మృత్యు ఒడిలోకి..

రమేశ్ (ఫైల్)

నర్సాపూర్, నవంబర్ 4: చేపల వేటకు వెళ్లి చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపూర్ గ్రామానికి చెందిన రోటం రమేశ్ (33) సోమవారం సమీపంలోని దోశల చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో వల తట్టుకుని నీటిలో మునిగి మృతిచెందాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

శివ్వంపేట, నవంబర్ 4: వ్యక్తి అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన బక్కొల్ల హరీశ్ సికింద్రాబాద్‌లో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 13న ఇంట్లో గొడవపడి వెళ్లిపోయాడు. ఇప్పటివరకు తిరిగి రాలేదు. అతడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

అద్దె బస్సుల చార్జీలు తగ్గింపు

మెదక్ అర్బన్, నవంబర్ 4: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని పుణ్యక్షేత్రాల దర్శనానికి, విహారయాత్రలకు, వివాహాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్లు మెదక్ డిపో మేనేజర్ సురేఖ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పల్లెవెలుగుకు రూ.11, ఎక్స్‌ప్రెస్‌కు రూ.7, డీలక్స్‌కు రూ.8, సూపర్ లగ్జరీ బస్సుకు రూ.6 మేర చార్జీలు తగ్గినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు విహారయాత్రలకు 10 శాతం రాయితి ఇస్తున్నట్లు తెలిపారు.

విలువిద్య నేర్చుకోవాలి

విలువిద్యను నేర్చిస్తున్న సత్యనారాయణ

రామాయంపేట, నవంబర్ 4: చిన్నారులు విలువిద్యను నేర్చుకోవాలని జిల్లా హాకీ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు బొంతల సత్యనారాయణ అన్నారు. సోమవారం రామాయంపేట కళాశాల గ్రౌండ్‌లో విలువిద్యను చిన్నారులకు నేర్పించారు.

గో ఆధారిత వ్